

# నవభూమి

తెలంగాణ అనుబంధం

13 ఫిబ్రవరి,2025 గురువారం పేజీలు:4

www.epaper.navabhoomi.in




## ఓబీసీ బిల్లు ఆమోదానికి
# రాజకీయ పార్టీలను ఏకం చేస్తాం

- డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క



**హైదరాబాద్, ఫిబ్రవరి 12, నవభూమి ప్రతినిధి–** ఓ బి సి లకు 42 శాతం కోటాను అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది వెనుకబడిన వర్గాల దశాబ్దాల పాత కలను నెరవేర్చడానికి సిద్ధంగా ఉంది. అసెంబ్లీలో ప్రభుత్వం ఓబిసి రిజర్వేషన్ బిల్లును అవలంబిస్తుంది పార్లమెంటులో బిసి రిజర్వేషన్ల బిల్లును ప్రవేశపెట్టడానికి ప్రయత్నిస్తుంది. మార్చి మొదటి వారంలో ఓబిసి రిజర్వేషన్ బిల్లును రాష్ట్ర అసెంబ్లీలో అవలంబిస్తారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాజకీయ పార్టీల ప్రతినిధులతో పాటు ఒక ప్రతినిధి బృందం ఢిల్లీకి వెళ్లి ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో సహా జాతీయ నాయకులను కలుస్తారు. జాతీయ స్థాయిలో బిసి కోటాను అందించాలని ప్రతినిధి బృందం కేంద్రానికి విజ్ఞప్తి చేస్తుంది. మేము దేశంలోని అన్ని రాజకీయ పార్టీల మద్దతును కూడా కోరుకుంటాము పార్లమెంటులో ఓ బి సిబిల్లును ఆమోదించడానికి వారిని ఏకం చేస్తాము. ఫిబ్రవరి 16 ఫిబ్రవరి 28 మధ్య జరిగే కుల సర్వేలో తమ వ్యక్తిగత వివరాలను నమోదు చేయడానికి మిగిలిపోయిన కుటుంబాలకు ప్రభుత్వం మరో అవకాశాన్ని అందిస్తుంది. మిగిలిపోయిన కుటుంబాలు తమ వివరాలను టోల్ ఫ్రీ నంబర్, ఆన్‌లైన్ మరియు ఎండిఓ కార్యాలయాలలో అప్‌లోడ్ చేయవచ్చు. జాతీయ స్థాయిలో ఇంత పెద్ద వ్యాయామం నిలిపివేయాలని కుల జనాభా లెక్కల పునరుజ్జీవనం కోసం కొన్ని దళాలు డిమాండ్ చేస్తున్నాయి రాజకీయ పార్టీలు, పౌర సంస్థలు మరియు మేధావులకు విజ్ఞప్తులు బిసిఎస్ యొక్క దశాబ్దాల నాటి కలను నెరవేర్చడానికి ప్రజల ప్రభుత్వానికి మద్దతు ఇస్తున్నాయి డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్కా మల్లు మాట్లాడుతూ, రాష్ట్రంలోని విద్య, రాజకీయాలు ఆర్థిక రంగాలలో ఓబిసిలకు 42 శాతం రిజర్

**తెలంగాణ రాష్ట్రంలో మరోసారి కుల గణన సర్వే**

తెలంగాణ రాష్ట్రంలో మరోసారి కుల గణన సర్వే నిర్వహిస్తామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రకటించారు. ఫిబ్రవరి 16 నుంచి 28వ తేదీ వరకు ఈ సర్వే నిర్వహిస్తామని ఆయన స్పష్టం చేశారు. బుధవారం హైదరాబాద్‌లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క విలేకర్లతో మాట్లాడుతూ.. తెలంగాణలో 3.1 శాతం మంది సర్వేలో పాల్గొన లేదని చెప్పారు.

గతంలో నిర్వహించిన సర్వేలో పాల్గొనని వారి కోసమే ఈ సారి నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. అలాగే కుల గణన సర్వే కోసం టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఇక కొందరు ఉద్దేశపూర్వకంగా ఈ సర్వేలో వివరాలు వెల్లడించ లేదని మల్లు భట్టి విక్రమార్క వివరించారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఇటీవల రేవంత్ రెడ్డి ప్రభుత్వం కుల గణన సర్వే నిర్వహించింది. ఈ సర్వేలో రాష్ట్రంలో బీసీల శాతం స్వల్పంగా తగ్గినట్లు నివేదిక స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో 2014లో నాటి టీఆర్ఎస్ ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర సర్వేలో 51 శాతానికి పైగా బీసీలు ఉన్నారని ఆ పార్టీ కార్య నిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ ప్రస్తుతం జరిపిన సర్వేలో బీసీల శాతం దాదాపు 5 శాతానికిపైగా తగ్గడంపై ఆయన సందేహం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో కులగణన సర్వే మళ్లీ నిర్వహించాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేసిన సంగతి తెలిసిందే. మరోవైపు కుల గణన సర్వే మళ్లీ నిర్వహించాలంటూ కేటీఆర్ డిమాండ్‌పై రేవంత్ కేబినెట్‌లోని పలువురు మంత్రులు మండిపడ్డారు. ఆ క్రమంలో కొండ సురేఖ సైతం కేటీఆర్‌కు కాస్తా ఘాటుగా కౌంటర్ ఇచ్చారు. కుల గణన సర్వే మళ్లీ నిర్వహించాలంటే.. మీతోపాటు మీ ఫ్యామిలీ దరఖాస్తు చేసుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు కొండా సురేఖ కౌంటర్ ఇచ్చిన సంగతి తెలిసిందే. దేశంలో కుల గణన జరగాలని లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆకాంక్షించారు. ఈ నేపథ్యంలో తాము అధికారంలోకి వస్తే.. తెలంగాణలో కుల గణన సర్వే నిర్వహిస్తామని ఆ పార్టీ హామీ ఇచ్చింది. దీంతో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటరు ఆ పార్టీకి పట్టం కట్టాడు. దాంతో రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ పార్టీ కుల గణన సర్వే నిర్వహించింది. ఈ సర్వేపై ప్రతిపక్షాలు విమర్శలు గుప్పించాయి. ఈ నేపథ్యంలో మరోసారి కుల గణన సర్వే నిర్వహించాలని రేవంత్ సర్కార్ నిర్ణయించింది.

# హైదరాబాద్‌లో హై టెన్షన్

**హైదరాబాద్, నవభూమి ప్రతినిధి–** టప్పచబుత్ర పోలీస్ స్టేషన్ పరిధిలో ఈరోజు తెల్లవారుజామున హనుమాన్ దేవాలయంలో శివాలయం ఉంది. అయితే ఈ ఆలయంలో శివలింగం వెనుక భాగంలో గుర్తుతెలియని దుండగులు మాంసపు ముద్దను వేయడంతో ఉదయం దర్శనానికి వచ్చిన భక్తులు ఇది గమనించి ఆందోళనకు గురయ్యారు దీంతో పెద్ద ఎత్తున హిందూ సంఘాలు, హిందువులు దేవాలయం వద్దకు చేరుకొని రోడ్డుపై బైఠాయించి తమకు న్యాయం జరగాలని నిందితుడిని తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఆలయ సిబ్బంది, భక్తులు వెంటనే పోలీసులకు సమాచారం అందజేశారు. ఈ ఘటనపై బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ స్పందించారు. ఆలయాలను అపవిత్రం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఇప్పటికే అనేక చోట్ల ఇదే జరిగిందని అన్నారు. పోలీసులు ఇలాంటి కేసుల్లో చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని సీరియస్ అయ్యారు. పవిత్ర ఆలయాల్లో కొంతమంది కావాలని ఆవు మాంసం పడేస్తున్నారని రాజాసింగ్ ఆరోపించారు. ఆలయంలో ఇలాంటి ఘటనలకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షిస్తామని హైదరాబాద్ జాయింట్ సీపీ విక్రమ్ సింగ్ హెచ్చరించారు. సంఘటన స్థలాన్ని ఇవాళ సీపీ విక్రమ్ సింగ్ పర్యవేక్షించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. ఇక్కడ సీసీటీవీ కెమెరాలు పనిచేయడం లేదని ఈరోజు సాయంత్రం వరకు అక్కడ సీసీటీవీ కేంద్రాలు ఏర్పాటు చేస్తామని మళ్లీ ఇలాంటి సంఘటనలు జరగకుండా ఒక కానిస్టేబుల్‌ను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. కచ్చితంగా పోలీసులు నిందితులను పట్టుకొని వారిపై తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## ఫీజు కట్టాలంటూ
# ప్రిన్సిపల్ నిలదీత

- నలుగురిలో అడిగారని.. ఇంట్లో ఉరివేసుకొని బాలిక ఆత్మహత్య
- మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా మేడ్చల్ పట్టణంలో ఈ ఘటన
- కన్నీరు మున్నీరైన దంపతులు..పోలీసులకు ఫిర్యాదు
- ప్రిన్సిపల్ రమాదేవిపై పోలీసులు కేసు నమోదు



**మేడ్చల్–నవభూమిబ్యూరో**

ఫీజు ఎప్పుడు కడతారు? అంటూ తనను ప్రిన్సిపల్, స్కూల్లో అందరి ముందు నిల్చోబెట్టి అడగడాన్ని ఆ బాలిక తీవ్ర అవమానకరంగా భావించింది. బడికి వెళ్లలేక కొన్నిరోజులుగా ఇంట్లోనే ఉంటున్న ఆ విద్యార్థిని ఆ మనోవేదనతోనే తన గదిలో ఆత్మహత్య చేసుకుంది. మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా మేడ్చల్ పట్టణంలో ఈ ఘటన జరిగింది. పదహారేళ్లకే నూరేళ్లు నిండిన బిడ్డ మృతదేహం వద్ద గుండెలవిసేలా రోదిస్తున్న ఆ తల్లిదండ్రులను ఓదార్చడం ఎవ్వరివల్లా కావడం లేదు. తమ బిడ్డను పాఠశాల ప్రిన్సిపలే పొట్టనబెట్టుకున్నారంటూ తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. మృతురాలి తల్లిదండ్రులు వెల్లడించిన వివరాల ప్రకారం.. ఖమ్మం జిల్లా కేంద్రానికి చెందిన వెంకటేశ్వర రావు, కమల దంపతులకు విక్రమ్, అఖిల (16) సంతానం. వెంకటేశ్వర రావు కుటుంబం మేడ్చల్‌లో స్థిరపడింది. విక్రమ్, అఖిల దగ్గర్లోని ఓ కార్పొరేట్ స్కూల్లో పదో తరగతి చదువుతున్నారు. ఈ పిల్లల స్కూలు ఫీజు కలిపి మొత్తం రూ.90వేలు కాగా, రూ.10వేలు మాత్రమే తల్లిదండ్రులు కట్టారు. పదో తరగతి వార్షిక పరీక్షలు సమీపిస్తుండటంతో పూర్తిస్థాయిలో ఫీజుల వసూలు కోసం ఇటీవల యాజమాన్యం పేరెంట్స్ మీటింగ్‌ను పెట్టింది. దీనికి వెంకటేశ్వర్ రావు, కమల హాజరవ్వలేదు.

అయితే మీటింగ్‌కు వచ్చిన ఇతర విద్యార్థుల తల్లిదండ్రుల ముందు ఫీజు బకాయిల విషయమై విక్రమ్, అఖిలను మహిళా ప్రిన్సిపల్ ప్రశ్నించారు. ఆమె తీరుతో తీవ్ర మనస్తాపానికి గురైన విక్రమ్, అఖిల.. అప్పటి నుంచి వారం రోజులుగా బడికి వెళ్లడం లేదు. మంగళవారం ఉదయం పాఠశాలకు వెళ్లాలని తల్లిదండ్రులు చెప్పడంతో అఖిల తన గదిలోకి వెళ్లి తలుపులు బిగించుకొని.. లోపల సీలింగ్ ఫ్యాన్‌కు ఉరివేసుకుంది. ఎంతసేపటికీ బిడ్డ గదిలోంచి బయటకు రాకపోవడంతో తల్లిదండ్రులు తలుపులు బద్దలు కొట్టి చూడగా అఖిల ఉరివేసుకున్న స్థితిలో కనిపించింది. అపస్మారక స్థితిలో ఉన్న బాలికను తొలుత ఓ ప్రైవేటు ఆస్పత్రికి.. అక్కడి నుంచి కార్పొరేట్ ఆస్పత్రికి తరలించారు. వెంటిలేటర్‌పై చికిత్స పొందుతున్న అఖిల బుధవారం సాయంత్రం మృతి చెందింది.

# సిటీలోకి వచ్చేది లేదు

## ప్యాసింజర్లకు ప్రైవేట్ ట్రావెల్స్ షాక్



**హైదరాబాద్, ఫిబ్రవరి 12, నవభూమి ప్రతినిధి–** నగరంలో బుధవారం తెల్లవారుజాము నుంచి ఆర్టీయే అధికారులు తనిఖీలు చేస్తున్నారు. దీంతో వనస్థలిపురం వద్ద బస్సులను ప్రైవేట్ ట్రావెల్స్ నిలిపివేశారు. ఆర్టీఏ దాడులు పూర్తి అయ్యే వరకు నగరంలోకి బస్సులు తీసుకువెళ్లేది లేదని డ్రైవర్లు చెబుతున్నారు. దీంతో ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రైవేట్ ట్రావెల్స్ కాల్ సెంటర్లకు ఫోన్ చేస్తే.. నిర్లక్ష్యంగా సమాధానం చెప్పారంటూ ప్రయాణీకులు వాపోయారు. గత 20 రోజుల నుంచి ఫిట్‌నెస్ లేకుండా, నిబంధనలు పాటించకుండా, తెలంగాణ ప్రభుత్వానికి టాక్స్ కట్టకుండా తిరుగుతున్న ప్రైవేటు ట్రావెల్స్ బస్సులపై ఆర్టీయే అధికారులు స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. దీంతో విషయం తెలుసుకున్న ప్రైవేటు ట్రావెల్స్ బస్సులు దాడులకు భయపడి వనస్థలిపురం వద్దే బస్సులను నిలిపివేశారు. దీంతో ప్రయాణీకులు దాదాపు 4, 5 గంటలు ఇబ్బందులు పడ్డారు. ఆర్టీవో అధికారులు సోదాలు పూర్తి అయ్యే వరకు సిటీలోకి బస్సును తీసుకువెళ్లమని ఆరంజ్ ట్రావెల్స్‌కు చెందిన డ్రైవర్ బస్సును వనస్థలిపురం వద్ద నిలిపివేశాడు. దీంతో ప్రయాణీకులు ఆరెంజ్ ట్రావెల్స్‌కు సంబంధించిన కాల్ సెంటర్‌కు ఫిర్యాదు చేస్తే వారు నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారు. అంటే ఆ బస్సులు ఫిట్‌నెస్ లేకపోవడం, సరైన పత్రాలు లేకుండా బస్సు నడుపుతున్నారు.

## నరనారాయణ ఆలయంలో పూజలు





**జన్నారం-నవభూమి :**-మండలంలోని కలమడుగు నారాయణస్వామి ఆలయంలో సామూహిక హెూమాలు చేశారు ఆలయ పూజారి రాజ నరేంద్ర శర్మ కాకర నర్శయ్యల ఆధ్వర్యంలో జరిగింది టిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జి జాన్సన్ నాయక్ , మాజీ జెడ్పీటీసీ చంద్రశేఖర్ లు కార్యక్రమానికి హాజరై ఆలయంలోబుధవారం పూజలు చేశారు అనంతరం వాలీబాల్ పోటీలు తిలకించారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సతీష్ కుమార్ సభ్యులు అంజగౌడ్ , రంగయ్య , మల్లేష్, భూమన్న తదితరులు పాల్గొన్నారు.

## 13 మందికి బైండోవర్ కేసులు ఎమ్మార్వో మనోహర్ చక్రవర్తి



**మోమిన్పేట్ నవభూమి ప్రతినిధి:**-నాన్ డ్యూటీ పెయిడ్ మద్యం గొలుసు దుకాణంలో మద్యం అమ్ముతున్నారని ఎమ్మార్వో మనోహర్ చక్రవర్తి బైండ్ ఓవర్ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బయట నుంచి తీసుకొని వచ్చి అమ్ముతున్నందుకు చలించని మద్యం అమ్మకూడదని 13 మందిపై బైండోవర్ కేసులు నిర్వహించారు మధ్యమును వేరే చోట్ల నుంచి తీసుకొచ్చి అమ్మకూడదు అని అన్నారు అలా అమ్మితే వారిపై కేసులు పెట్టడం జరుగుతుందని జైలుకు పంపడం జరుగుతుంది అన్నారు

## ఏడుపాయలలో ఘనంగా దుర్గమ్మ పల్లకి సేవ

**పాపన్నపేట ఫిబ్రవరి12:నవభూమి:** పవిత్ర పుణ్యక్షేత్రమైన ఏడుపాయల శ్రీ వన దుర్గాభవాని మాత సన్నిధిలో పౌర్ణమిని పురస్కరించుకొని బుధవారం రాత్రి అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని పల్లకి సేవ నిర్వహించారు. ముందుగా అమ్మవారి మూల విరాట్ విగ్రహానికి పూజలు నిర్వహించారు. అనంతరం పల్లకిలో ఏర్పాటుచేసిన ఉత్సవ విగ్రహానికి పూజలు నిర్వహించారు. ఆలయం నుండి ప్రారంభమైన పల్లకిసేవ శివాలయం మీదుగా కొనసాగి రాజగోపురం గుండా ఆలయం వరకు చేరుకొగ భక్తులు పల్లకిసేవలో పాల్గొని తరించి పోయారు. ఈ పల్లకి సేవ కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వాహణాధికారి చంద్రశేఖర్, సిబ్బంది, అర్చకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# రిటైర్మెంట్‌కు దగ్గర ఉన్న ఉద్యోగులను ఎన్నికల విధులను నుండి మినహాయించాలి: టిపిటిఎఫ్





**మహబూబాబాద్ ఫిబ్రవరి 12, నవభూమి:** తెలంగాణ రాష్ట్రంలో త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించనున్న సందర్భంగా ఆరు నెలలలోపు ఉద్యోగ విరమణ పొందనున్న ఉద్యోగ, ఉపాధ్యాయులు, గర్భిణీ స్త్రీలు, పాలిచ్చే తల్లులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు, అంగ వైకల్యం గల వారికి ఎన్నికల విధుల నుండి మినహించాలని కోరుతూ తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బలాష్టి రమేష్ మాట్లాడుతూ, మహబూబాబాద్ జిల్లాలో ఎన్నికల నిర్వహణ కొరకు సిబ్బందిని నియమిస్తున్న నేపథ్యంలో ఉపాధ్యాయులకు సీనియార్టీ ప్రాతిపదికన ఎన్నికల విధులు కేటాయించాలని, కేంద్ర ఎన్నికల సంఘం ఉత్తర్వుల మేరకు 2025-ఆగస్టు లోపు ఉద్యోగ విరమణ పొందే ఉద్యోగ, ఉపాధ్యాయులను,అదేవిధంగా ఎవరికైతే ఎన్నికల విధులనుండి మినహాయింపు అవసరమో వారందరకీ మినహాయింపు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ చుంచు శ్రీశైలం, జిల్లా బాధ్యులు చీకటి ఉపేందర్, రాచకొండ ఉపేందర్, వివిధ మండలాల బాధ్యులు ఎస్ రామలింగారెడ్డి, తీగల రమేష్, ఓదెల శివకుమార్, గుగులోత్ బాలాజీ, చిందం శ్రీనివాస్, బి ప్రకాష్, సోమ రవి, ఎం మధుసూదన్ రావు జి ప్రకాశం,దబ్బా నరేష్, జిలకర శ్రీనివాస్, ఎండి ఉస్మాన్, ఎస్ నాగేశ్వరరావు, ది జబర్లాల్, బి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్యారా నగర్ డంపింగ్ యార్డ్ నిర్మాణ పనులను వెంటనే ఆపేయాలి

- హైకోర్టు ఉత్తర్వులను అధికారులు అమలు చేయాలి
- డంపింగ్ యార్డ్ నిర్మాణ పనులు ఆపకపోతే పోరాటం తీవ్రతరం చేస్తాం
- సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మాణిక్
- సంగారెడ్డి ఆర్డీవో రవీందర్ రెడ్డికి పిఎం వినతి



**సంగారెడ్డి బ్యూరో నవభూమి:** ప్యారా నగర్ డంపింగ్ యార్డ్ నిర్మాణం పనులను వెంటనే ఆపేయాలని హైకోర్టు ఉత్తర్వులను అమలు చేయాలని లేనిపక్షంలో పోరాటం తీవ్రతం చేస్తామని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మానిక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హైకోర్టు ఉత్తర్వులను అమలు చేసి డంపింగ్ యార్డ్ నిర్మాణ పనులను వెంటనే ఆపేయాలని సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో సంగారెడ్డి ఆర్డిఓ రవీందర్ రెడ్డి కి బుధవారం వినతి పత్రం ఇవ్వడం జరిగింది . ఈ సందర్బంగా సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మాణిక్ మాట్లాడుతు గుమ్మడిదల మండలం ప్యారానగర్ గ్రామ పరిసర ప్రాంతంలో జిహెచ్ఎంసి పరిధిలోని చెత్త వేయడానికి డంపింగ్ యార్డ్ ఏర్పాటుకు నిర్మాణ పనులను చేపట్టడం ప్రజాభిప్రాయానికి వ్యతిరేకమని అన్నారు. ప్యారా నగర్ గ్రామంలోని సర్వే నెంబర్ 40,41లో గల152 ఎకరాలు భూమిని 2015లో కేటాయించినప్పటికీ 13గ్రామాల ప్రజలు గ్రామ పంచాయతీలో డంపింగ్ యార్డ్ వద్దు అని తీర్మానాలు చేసి ప్రభుత్వానికి పంపించారని అన్నారు. కొంతమంది రైతులు మా పట్టా భూములు ఉన్నాయని హైకోర్టును ఆశ్రయించగా గ్రామంలోని 750 ఎకరాల భూమిని సర్వే చేసి బౌండరీస్ పెట్టాలని అప్పటివరకు ఎటువంటి పనులు చేయొద్దని హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చిందని అన్నారు. కానీ పిసిబి ఫారెస్ట్ అనుమతులు ఉన్నాయని సాకుతో డంపింగ్ యార్డ్ పనులు ప్రారంభించడం దారుణమని అన్నారు. జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ ప్రమాదం గుణపాఠం తీసుకోకుండా ప్రజలకు వ్యతిరేకంగా చర్యలు చేపట్టడం సరైనది కాదని అన్నారు నర్సాపూర్ ఫారెస్ట్ 1750 హెక్టార్లలో విస్తరించి ఉన్నదని ఈ ప్రాంతంలో పలు చెరువులు కుంటలు ఉన్నాయని, సైతం నర్సాపూర్ పెద్ద చెరువు కాలుష్యం బారినపడే అవకాశం ఉందని అన్నారు. నర్సాపూర్ పెద్ద చెరువు నుండి కాసాల చెరువు అక్కడి నుండి మంజీరా నది కూడా డంపింగ్ యార్డ్ తో కలుషిత చేరే ప్రమాదం ఉందని అన్నారు. ఇదే జరిగితే మంజీర నది ఎడారిగా మారే పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. పశువులు పక్షులు జంతువులు ప్రకృతికి సంపద కనుమరుగయ్యి ప్రమాదం ఉందని అన్నారు. డంపింగ్ యార్డ్ తో గుమ్మడిదల మండలంలోని 17 గ్రామాల ప్రజలు ఇబ్బందులకు గురవుతారని అన్నారు. ఎయిర్ సర్వీస్ అధికారులు సైతం డంపింగ్ యార్డ్ వ్యతిరేకిస్తున్నారని అన్నారు. వీటన్నిటిని పట్టించుకోకుండా మొండిగా ప్రభుత్వం వ్యవహరిస్తుందని అన్నారు. వెంటనే డంపింగ్ యార్డ్ పనులను వెంటనే ఆపేయాలని, హైకోర్టు ఉత్తర్వులను అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పోరాటం తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పి కృష్ణ సిపిఎం నాయకులు పి అశోక్, బి దత్తు తదితరులు పాల్గొన్నారు.

# భరోసా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం

**మణుగూరు ఫిబ్రవరి 12 నవభూమి ప్రతినిధి:**-శ్రీ విద్యాభ్యాస పాఠశాలలో వి.సాయి కార్తీక్ జన్మదిన వేడుకను భరోసా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మణుగూరు సింగరేణి అదనపు మేనేజర్ వి అప్పారావు మాట్లాడుతూ విద్యార్థులు కృషి, పట్టుదలతో చదువులో రాణించి తమ భవిష్యత్తును నిర్మించుకోవాలని సూచించారు. సామాజిక సేవలో భరోసా వెల్ఫేర్ సొసైటీ చేస్తున్న విశేష కృషిని ఆయన హృదయపూర్వకంగా అభినందించారు. ఈ సంస్థ విద్యా రంగంలోనే కాకుండా, రక్తదాన కార్యక్రమాల్లో కూడా రాష్ట్ర వ్యాప్తంగా విశేష సేవలు అందిస్తోంది. అత్యవసర పరిస్థితుల్లో అనేక మంది రోగులకు రక్తాన్ని అందజేస్తూ అపరిమిత ప్రాణాలను రక్షించడంలో ప్రముఖ పాత్ర పోషిస్తోంది. స్థానిక ప్రాంతంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా రక్తదానం సేవలను విస్తరించి, ఎన్నో కుటుంబాలకు ఆశాజ్యోతి అందిస్తున్నందుకు భరోసా వెల్ఫేర్ సొసైటీని ఆయన ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ సందర్భాన్ని మరింత అర్థవంతంగా మార్చుతూ వి అప్పారావు సహకారంతో ఏకలవ్య రెసిడెన్షియల్ పాఠశాల ప్రవేశ పరీక్ష ఫీజుల నిమిత్తం భరోసా వెల్ఫేర్ సొసైటీ రూ.5,000 విరాళాన్ని అందజేశారు. ఈ చెక్కును శ్రీ విద్యాభ్యాస పాఠశాల హెడ్ మాస్టర్ జగన్ మోహన్ రెడ్డి కి అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ మేనేజర్ రాంబాబు, సేఫ్టీ ఆఫీసర్, భరోసా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు లింగబాబు, సుధాకర్, భరోసా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు అమీన్ ఉద్దీన్, హెచ్.ఎం. పాల్గొన్నారు.

# సాయిబాబా దేవాలయం 14 వ వార్షికోత్సవంలో పాల్గొన్న కత్తి కార్తీక గౌడ్

**చేగుంట ఫిబ్రవరి 13 నవభూమి:**చేగుంట మండలం కర్నాల్ పల్లి గ్రామంలో సాయిబాబా దేవాలయ 14 వ వార్షికోత్సవ మహోత్సవాల సందర్భంగా మహోత్సవంలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తీక గౌడ్.లి అనంతరం వార్షికోత్సవ మహోత్సవాల్లో భాగంగా మాధవనందా స్వామి ప్రవచనాల్లో పాల్గొని ఆయన ఆశీర్వాదాలు తీసుకోవడం జరిగింది. అనంతరం కర్ణంపల్లి రేణుక ఎల్లమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసినరు రేణుక ఎల్లమ్మ ఆలయ కమిటీ చైర్మన్ రాములు గౌడ్



శాలువాతో సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో సాయిబాబా ఆలయ కమిటీ అధ్యక్షులు రమేష్, బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు అశోక్ రెడ్డి, రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయ కమిటీ అధ్యక్షులు రాములు, బాలేశం గౌడ్, సీనియర్ నాయకులు కొత్త దేవి రెడ్డి, అనిల్ గౌడ్, వెంకటరెడ్డి, రాజు, స్వామి, కామోజీ అనురాధ తదితరులు పాల్గొన్నారు.



# పల్లె దవాఖానకు బాసట అందించిన అయిత పరంజ్యోతి




**చేగుంట: ఫిబ్రవరి 13 నవభూమి :**–చేగుంట మండల కేంద్రంలోని పల్లె దవాఖానకు ప్రముఖ సంఘ సేవకులు పరంజ్యోతి 4 కుర్చీలు, ఫ్యాను అందజేశారు. దవాఖానకు వచ్చిన వారికి ఇబ్బందులు కలగకుండా కోరిన వెంటనే కుర్చీలు, ఫ్యాన్ అందజేసినందుకు దాతకు సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం జ్యోతి, కాలనీవాసులు గడ్డమీద రఘుపతి, పులబోయిన రఘు, లక్ష్మణ్, శివకుమార్, కృష్ణ, మల్లమ్మ, అంగన్వాడీ టీచర్ సుగుణ, ఆశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో ఉచితంగా మజ్జిగ ప్రసాదం

**భద్రాచలం ఫిబ్రవరి 12 నవభూమి ప్రతినిధి:**–శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయంలో నేటి నుండి ఎండాకాలం దృష్టిలో పెట్టుకొని ఆలయానికి వచ్చే భక్తుల కోసం ఉచితంగా మజ్జిగ ప్రసాదం పంపిణీ చేసిన ఆలయ ఈవో రమాదేవి. ఆమె మాట్లాడుతూ మార్చి, ఏప్రిల్, మే, జూన్ వరకు ఎండలు తీవ్రంగా ఉంటాయని, దేవుని దర్శనం చేసుకునే భక్తులకు దాహం తీర్చేందుకు మజ్జిగ ప్రసాదాన్ని ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు ఏఈ రవీందర్, శ్రీను, ఉద్యోగస్తులు తదితరులు పాల్గొన్నారు

# ఆశీర్వదించండి..అత్యధిక మెజార్టీతో గెలిపించండి

■ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు



**జన్నారం, నవభూమి:**–మోడల్ స్కూల్ టీచర్స్ కి 010 ద్వారా వేతనాలు అందజేసి కారుణ్య నియామకాలు చేపట్టేలా కృషి చేస్తాను. గురుకుల టీచర్స్ కి మినిమం టైం స్కేల్ వర్తింపజేస్తూ 12 నెలల వేతనంతో కూడిన ఉద్యోగ భద్రత కల్పించేలా కృషి చేస్తాను. కేజీబీవీ ఉపాధ్యాయులకు ఎస్ ఎస్ ఏ ఉద్యోగులకు మినిమం టైమ్ స్కేల్ వర్తింపజేస్తూ సర్వీస్ రెగ్యులరైజ్ చేసేలా కృషి చేస్తాను. ప్రైవేటు ఉపాధ్యాయులకు కనీస వేతన చట్టం మరియు ఉద్యోగ భద్రత కల్పించి వారికి సంరక్షణ చట్టం తీసుకురావడానికి కృషి చేస్తాను. ప్రభుత్వ ఉద్యోగులకు పెండింగ్లో ఉన్న డి ఏ మరియు పిఆర్సి లను అమలు అయ్యేలా కృషి చేస్తాను. సి.పి.ఎస్ రద్దు కొరకు కృషిచేసి ఓ.పి. ఎస్ విధానాన్ని కొనసాగించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తాను. 41 సి.ఆర్.పి. సి చట్టంలో సవరణ చేసేందుకు కృషి చేస్తాను. జూనియర్ లాయర్స్ కి స్టైఫండ్ వచ్చేలా కృషి చేస్తాను. అసంఘటితముగా ఉన్న అన్ని రంగాల ప్రైవేట్ ఉద్యోగుల మరియు కార్మికులందరికీ హెల్త్ కార్డులు ఇప్పించుటకు కృషి చేస్తాను. ప్రైవేట్ పాఠశాలల్లో పనిచేస్తున్న సిబ్బంది మరియు జర్నలిస్టులకు ప్రభుత్వం ద్వారా డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల మంజూరుకు ప్రయత్నిస్తాను. ప్రైవేట్ ఉద్యోగులందరికీ 61సంవత్సరాలు పూర్తయిన వెంటనే జీవన భృతి పెన్షన్ సౌకర్యం కల్పించడానికి ప్రభుత్వాన్ని ఒప్పిస్తాను. అన్ని రంగాలలోని ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాను మరియు వారి సంక్షేమానికి కట్టుబడి ఉంటాను అర్హులైన నిరుద్యోగులు అందరికీ నిరుద్యోగ భృతి అందేలా చూస్తాను. ప్రతి ప్రైవేట్ ఉద్యోగికి ఆరోగ్య భద్రత కలిగించేలా 10 లక్షల ఆరోగ్య భీమా అందించేలా కృషి చేస్తాను. నిరుద్యోగులందరికీ వివిధ వృత్తి విద్య కోర్సులలో మరియు కంప్యూటర్ రంగాలలో స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు నిర్వహిస్తాను. నిరుద్యోగుల కొరకు ప్రభుత్వ రంగంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలు వెంటనే భర్తీ చేసేలా కృషి చేస్తాను ప్రతి సంవత్సరం ప్రభుత్వ ఉద్యోగాల ఖాళీలను సూచించే విధంగా ఉద్యోగ క్యాలండర్ రూపకల్పనకు కృషి చేస్తాను. ప్రతి జిల్లా మరియు మండల కేంద్రాలలో ఉన్న లైబ్రరీల బలోపేతానికి కృషి చేస్తాను. వివిధ వ్యాపారాలకు చిన్న మధ్యతరహా పరిశ్రమలకు ఆర్థికంగా నిలదొక్కుకొనుటకు ప్రభుత్వ సబ్సిడీతో దీర్ఘ మరియు మధ్యకాలిక రుణాలు మంజూరు చేయిస్తాను. కాంట్రాక్టు మరియు ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగులకు సమానంగా వేతన సవరణ ఉద్యోగ భద్రత కల్పించేలా కృషి చేస్తాను. న్యాయవాదుల వైద్యుల, బ్యాంకు ఉద్యోగుల, సింగరేణి ఉద్యోగుల, మరియు కార్మికుల, ఆర్టీసీ ఉద్యోగుల,మున్సిపాలిటీ ఉద్యోగుల, వ్యాపారుల మరియు వివిధ రంగాలలోని వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాను.

విద్యా హక్కు చట్టం ప్రకారం 25 శాతం పేద విద్యార్థులకు ఉచిత విద్య కొరకు ప్రభుత్వం ద్వారా రియంబర్స్మెంట్ వచ్చేలా కృషి చేస్తాను. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేట్ మరియు ప్రభుత్వ విద్యా రంగంలో సమూలమైన మార్పులకు శ్రీకారం చుట్టి పక్కా ప్రణాళికలతో నాణ్యమైన నైపుణ్యమైన మరియు విలువలతో కూడిన విద్య అందేలా శాయాశక్తుల కృషి చేస్తానని హామీ ఇస్తున్నాను.

# చేవెళ్ల బస్టాప్ ఓపెనింగ్ అట్టర్ ప్లాప్

- బస్ స్టాప్ ప్రారంభోత్సవానికి మంత్రుల డుమ్మా
- చేసేది లేక ఎమ్మెల్యేతోనే కానిచ్చేసిన ప్రారంభోత్సవం
- కార్యక్రమంలో కనిపించని స్థానిక కాంగ్రెస్ అగ్ర నాయకులు
- ఎమ్మెల్యే ఒంటెద్దు పోకడతోనే కాంగ్రెస్ శ్రేణులు దూరమా
- చేవెళ్ల కాంగ్రెస్‌లో ముదిరిన వర్గ పోరు
- ముఖ్యమంత్రి వద్ద కాంగ్రెస్ అగ్ర నాయకుల అసంతృప్తి




**చేవెళ్ల, ఫిబ్రవరి 12 నవ భూమి :** బుధవారం చేవెళ్ల మండల కేంద్రంలోని నూతన బస్ స్టాప్ ప్రారంభోత్సవం అట్టర్ ప్లాప్ గా జరిగింది. ఈ కార్యక్రమానికి రావలసిన రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్న ప్రభాకర్, జిల్లా మంత్రి శ్రీధర్ బాబు తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ చేత మధ్యాహ్నం 2:30 కి ప్రారంభించాల్సిన కార్యక్రమం చివరికి వారు రాకపోవడంతో చేసేదేమీ లేక సాయంత్రం 5 గంటలకు స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పూర్తిస్థాయి స్థానిక కాంగ్రెస్ అగ్ర నాయకులు లేకుండానే కార్యక్రమం ముగించేశారు. సభాపతితో పాటు రాష్ట్ర మంత్రులు రాకపోవడం స్థానికంగా చర్చనీయంశమైంది. నిన్న మొన్నటి వరకు ఎమ్మెల్యే యాదయ్యతో పాటు ఉన్న యాదయ్య వర్గం కూడా ఇప్పుడు అంటిముంటున్నట్టుగా ఉండటం వెనుక కారణం ఏమై ఉంటుందన్న చర్చ స్థానికంగా చర్చనీయఅంశంగా మారింది. రాష్ట్రంలో హాట్ టాపిక్ గా మారిన బి ఆర్ ఎస్ లో గెలిచి కాంగ్రెస్ లో చేరిన ఎమ్మెల్యే స్థానాల్లో ఉప ఎన్నికలు రాబోతున్నాయి అన్న నేపత్యంలో చేవెళ్లలో కూడా ఉప ఎన్నికలు జరుగుతాయనే భావనతోనే నిన్నటి వరకు ఎమ్మెల్యే యాదయ్యతో కలిసి ఉన్న నేతలు నేడు అంటి వ ం ం ట్ట న ట ం ట వ్యవహరిస్తున్నారు అన్న చర్చ జరుగుతుంది. ఒకవేళ చేవెళ్లలో ఉపఎన్నిక జరుగుతే ఎమ్మెల్యే యాదయ్య గెలువగలడా... అన్న సందేహం కూడా బలంగా వినిపిస్తుంది. ముఖ్యమంత్రి వద్ద కాంగ్రెస్ అగ్ర నాయకుల అసంతృప్తి పార్టీలో సముచిత స్థానం లేదని అంటున్న స్థానిక కాంగ్రెస్ అగ్ర నాయకులు, కార్యకర్తలు. కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల అసెంబ్లీ ఇన్చార్జ్ భీమ్ భరత్ ఆధ్వర్యంలో చేవెళ్ల కాంగ్రెస్ అగ్ర నాయకులు ఎమ్మెల్యే యాదయ్య పై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్దా అసంతృప్తి వ్యక్తం చేశారు. దీనిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేవెళ్ల కాంగ్రెస్ నాయకుల అసంతృప్తిపై సానుకూలంగా స్పందించినట్టు తెలిసింది. పదేళ్లుగా చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారికి పార్టీలో గుర్తింపు దక్కడం లేదని, మొన్న జరిగిన రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓటమికి శాయశక్తుల పనిచేసిన ఎమ్మెల్యే కాలే యాదయ్య టిఆర్ఎస్ పార్టీలో గెలిచి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన వెంటనే కాంగ్రెస్ లో చేరడంతో ముందు నుండి పార్టీ కోసం పనిచేసిన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలకు ఎమ్మెల్యే యాదయ్య ప్రాముఖ్యత ఇవ్వడం లేదని, ఎమ్మెల్యే యాదయ్య ఇలాగే వ్యవహరిస్తే స్థానిక ఎన్నికల్లో పార్టీకి తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని ముఖ్యమంత్రి వద్ద ఆవేదన వ్యక్తం చేసినట్టు తెలిసింది. దీనిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించి వాటికోసం పనిచేసిన వారికే ప్రాధాన్యత ఉంటుందని, వారికి తప్పక గుర్తింపు ఉంటుందని చేవెళ్ల కాంగ్రెస్ నాయకులకు భరోసా ఇచ్చారని తెలిసింది.



# క్రీడాకారులకు నా ప్రోత్సాహం ఎప్పుడూ ఉంటుంది

### ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి

### దిగ్విజయంగా ముగిసిన నిడదవెల్లి మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్

### గెలుపొందిన టీమ్‌లకు బహుమతుల అందజేత



**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :** గ్రామీణ ప్రాంతాలలో క్రీడాకారులు ఎంత ప్రతిభ కలిగి ఉంటారని, అలాంటి క్రీడాకారులకు తమ సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని మహబూబ్నగర్ ఎమ్మెల్సీ నాగర్కుంట నవీన్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం ఈ మేరకు మండలంలోని నిడదవెల్లి గ్రామంలో నిడదవెల్లి మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి ఎమ్మెల్సి నవీన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. క్రికెట్ పోటీలలో విన్నర్ గా నిలిచిన కేశంపేట టీంకు, రన్నర్ గా నిలిచిన బొదునంపల్లి టీంల లకు ఎమ్మెల్సీ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. మన జాతీయ క్రీడా హాకీ అయినప్పటికీ, భారతదేశంలో క్రికెట్ ఆటకు ఉన్నంత మక్కువ మరే ఆటకు లేదన్నారు. చాలామంది యువత మన ఇండియన్ క్రికెటర్లకు వీరాభిమానులుగా ఉంటారని, క్రీడాకారులకు ఎల్లప్పుడూ తన ప్రోత్సాహం ఉంటుందని, కృషి పట్టుదల ఉంటే క్రికెట్ క్రీడలో అద్భుతంగా రాణించవచ్చని అభిప్రాయపడ్డారు. యువత నిరంతరం సాధన చేస్తూ ఉంటే క్రికెట్ ఆటలో అద్భుతాలు సృష్టించవచ్చని, మంచి ఆటగాలుగా రాణించి తమ కుటుంబానికి తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని క్రీడాకారులకు సూచించారు. ఈ సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్ను నిర్వహించిన నిర్వాహకులను ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో కేశంపేట మాజీ వైస్ ఎంపిపి సురేందర్, నిడదవెల్లి మాజీ ఉప సర్పంచ్ మల్లయ్య, పాపిరెడ్డి గూడ మాజీ సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ ఎంపిటిసి బుజ్జి రాంచందర్ నాయక్, పోమాల్ పల్లి మాజీ సర్పంచ్ భూపాల్ రెడ్డి, ఆకుల రుక్కమ శ్రీరాములు జ్ఞాపకర్థం వారి వారసులు ఆకుల వెంకటేష్, శ్రీశైలం నిర్వహించారు.

# ఆదివాసి యువత విద్య, క్రీడలపై దృష్టి పెట్టాలి

### గుండాల సిఐ రవీందర్

**గుండాల ఫిబ్రవరి 11 నవభూమి:** గుండాల పోలీస్ స్టేషన్ పరిధిలోని అడవి రామవరం గ్రామంను గుండాల సిఐ లోడిగ రవీందర్, గుండాల పోలీస్ స్టేషన్ సిబ్బంది బుధవారం సందర్శించి వారికి వాలీబాల్ కిట్టు అందజేశారు. ఈ సందర్భంగా సిఐ రవీందర్ మాట్లాడుతూ ఆదివాసి యువత నక్సలిజానికి, అసాంఘిక శక్తులకి దూరంగా ఉండాలని, అభివృద్ధి దిశగా పయనించాలని అన్నారు. యువత విద్య వైపు తమ దృష్టిని మళ్ళించాలని, అప్పుడే ఆదివాసి గ్రామాలు అభివృద్ధి చెందుతాయని తెలిపినారు. అదేవిధంగా క్రీడలను తమ దైనందిక కార్యక్రమాలలో భాగంగా చేసుకోవాలని, దాని ద్వారా శారీరకకంగా, మానసికంగా దృఢంగా ఉంటారని తెలిపారు. గ్రామాల్లోకి ఎవరైనా కొత్త వ్యక్తులు వచ్చిన, అనుమానస్పద వ్యక్తులు వచ్చిన పోలీస్ వారికి వెంటనే తెలియజేయాలని చెప్పారు. ఎవరైనా అనారోగ్యానికి గురి అయితే నాటు వైద్యం వాడకుండా, డాక్టర్లచే పరీక్షలు చేయించుకుని చికిత్స చేయించుకోవాలని, అంతేగాని నాటువైద్యం వాడి అనవసరంగా ప్రాణాల మీదికి తెచ్చుకోవద్దని చెప్పినారు. అడవి రామవరం గ్రామస్తులు తమకు వాలీబాల్ కిట్టు ఇవ్వడం ద్వారా తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు



# ట్రైబల్ మ్యూజియం ఆకట్టుకునేలా డిజైన్ చేయాలి

### ■ ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్





**భద్రాచలం జనవరి 12 నవభూమి ప్రతినిధి:** ఐటీడీఏ ప్రాంగణంలో పర్యాటకుల కోసం ముస్తాబు చేస్తున్న గిరిజన మ్యూజియం గిరిజన సాంస్కృతి సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలతో పాటు పూర్తిస్థాయిలో హరిత వనంగా సోబిల్లెల చూపరులకు ఆకట్టుకునే విధంగా డిజైన్ గా రూపుదిద్దుకునేలా ఏర్పాట్లు చేయాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. బుధవారం నాడు మ్యూజియం కమిటీ సభ్యులతో కలిసి మ్యూజియమును సందర్శించి మ్యూజియం పరిసరాలలో ఏర్పాట్లు చేసే వివిధ రకాల పూలు మరియు షోకేజ్ చెట్లు, పచ్చటి నారుతో డిజైన్ గా వివిధ భంగిమలతో తయారుచేసిన కళాకృతులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాంటేషన్ ఏర్పాటు కొరకు తీసుకువచ్చిన పూల చెట్లను సెల్ఫీ పాయింటు మరియు మంచే, నిర్మాణం చేపట్టిన గుడిసెల ముందు అందంగా అమర్చాలని అలాగే బోటింగ్ చేసే ప్రదేశంలో సేఫ్టీగా కాంపౌండ్ వాల్ నిర్మాణం చేపట్టి పూర్తిగా చదును చేయాలని, సందర్శకులు కూర్చొని బోటింగ్ తిలకించడానికి డైనింగ్ టేబుల్స్ మరియు కుర్చీలు వెదురుతో తయారు చేసినవి ఏర్పాటు చేయాలని, మంచేపై కూడా వెదురుతో తయారుచేసిన డైనింగ్ సెట్ కుర్చీలు అందంగా అమర్చాలని, గిరిజన మహిళలు, గిరిజన రైతులు వ్యవసాయ పద్ధతులు, వారి జీవన విధానాలు, సంస్కృతి సాంప్రదాయాలకు సంబంధించిన పెయింటింగ్స్ 15 రోజులలో పూర్తయ్యే విధంగా చూడాలని, బాక్స్ క్రికెట్ కోసం ఏర్పాటు చేస్తున్న గ్రౌండ్ నిర్మాణం పనులు ప్రారంభించాలని అన్నారు. ప్లాంటేషన్ ఏర్పాటు కొరకు తీసుకువచ్చిన పూల చెట్లను మరియు వివిధ భంగిమలతో తయారుచేసిన కళాఖండాలను పర్యాటకులు చూసి సెల్ఫీ ఫోటోలు దిగే విధంగా అమర్చాలని ఉద్యానవనాధికారికి సూచించారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ చంద్రశేఖర్, ఉద్యానవనాధికారి ఉదయ్ కుమార్, డి ఈ హరీష్, టి ఏ శ్రీనివాస్, మ్యూజియం ఇంచార్జ్ వీరాస్వామి, క్రాఫ్ట్ టీచర్లు సరస్వతి, సునంద తదితరులు పాల్గొన్నారు.

# స్వయం ఉపాధి పథకాలపై కౌన్సిలింగ్ జాబ్ మేళా

### ■ ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్





**భద్రాచలం ఫిబ్రవరి 12 నవభూమి ప్రతినిధి:** నిరుద్యోగులైన గిరిజన యువతీ యువకులు పై స్థాయి వరకు చదువుకొని ఇంటిపట్టునే ఉండి ఖాళీగా ఉండకుండా అంది వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వృత్తి నైపుణ్యాలు పెంపొందించుకొని జీవనోపాధికి వెసులుబాటు కల్పించుకోవాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. బుధవారం నాడు ఐటిడిఏ ప్రాంగణంలోని వైటీసీలో నిరుద్యోగ గిరిజన యువతీ యువకులకు వివిధ స్వయం ఉపాధి పథకాలపై నిర్వహించిన కౌన్సిలింగ్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రతి యువతి, యువకులు చెడు భావాలను మనసులో నుండి తీసేసి మార్పు చెంది వృత్తి నైపుణ్యాలు పెంపొందించుకోవాలని, వృత్తి నైపుణ్యాలు పెంపొందించుకొని ముందుకు పోతున్న దేశాలలో చైనా జపాన్ దక్షిణ కొరియా రాష్ట్రాలు ముందుకు పోతున్నాయని, ప్రపంచ దేశాలకు పోటీపడి మనం కూడా ముందుకు పోవాలని, పీజీ, బీటెక్, చేసిన యువతీ, యువకులు స్కిల్ డెవలప్మెంట్ పెంపొందించుకొని వివిధ ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో పనిచేస్తూ జీవనోపాధి కల్పించుకుంటున్నారని త్వరలో మన రాష్ట్రంలో ఉన్న యువతీ, యువకుల కొరకు స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగం అనేది ఈ పోటీ ప్రపంచంలో సాధించాలంటే ఎంతో శ్రమించాలని, అందుకు ప్రతి ఒక్కరు ఐటీడీఏ భవిత సెల్లు ద్వారా నిర్వహించే వివిధ రకాల వృత్తి శిక్షణలో తర్ఫీదు పొంది శిక్షణ తీసుకొని స్వయం ఉపాధి ద్వారా జీవనోపాధి పొంది ఆర్థిక వెసులు బాటు కల్పించుకోవాలని ఆయన అన్నారు. వివిధ కోర్సులలో చేరడానికి కౌన్సిలింగ్కు వచ్చిన ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా అవకాశం కల్పిస్తామని దానిని సద్వినియోగం చేసుకొని జీవనోపాధి పొందాలని ఆయన అన్నారు. ఈ జాబ్ మేళాకు 80 మంది గిరిజన యువతీ యువకులు దరఖాస్తు చేసుకున్నారని వారిలో 39 మంది వారి విద్యార్హతను బట్టి ప్రైవేట్ కంపెనీలకు సెలెక్ట్ అయ్యారని, 13 మంది వివిధ రకాల శిక్షణలు బ్యూటీషియన్, అసిస్టెంట్ ఎలక్ట్రీషియన్, కంప్యూటర్ శిక్షణ కొరకు ఎంపికయ్యారని, అలాగే మెడిప్లస్ కంపెనీకి 14 మంది, నవత రోడ్డు ట్రాన్స్పోర్ట్ సంస్థకు 9 మంది, శ్రీరామ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీలకు ఆరుగురు, ఓపి సెక్యూరిటీ గార్డులకు పదిమందిని ఎంపిక చేయడం జరిగిందని అన్నారు. వీరికి శిక్షణానంతరం ప్రైవేటు కంపెనీలలో నెలకు 12,000 నుండి 18 వేల రూపాయల వేతనం వచ్చేలా ప్రైవేటుగా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారని, మిగతా కోర్సులు స్వయం ఉపాధి ద్వారా జీవనోపాధి కల్పించుకోవడానికి వెసులుబాటు ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, జేడీఎం హరికృష్ణ, వివిధ కంపెనీలనుండి జగన్, ఉపేందర్, పీటర్, మణికాంత్, ఐటీసీ సంస్థ నుంచి అనూష, శ్రీనివాస్ అంజయ్య భవిత సెల్ సిబ్బంది మణికుమారి, సమ్మయ్య, దినేష్ మరియు కౌన్సిలింగ్కు వచ్చిన గిరిజన యువతి యువకులు పాల్గొన్నారు.

# టియుసిఐ జిల్లా మహాసభను జయప్రదం చేయండి

**ములకలపల్లి ఫిబ్రవరి 13 నవభూమి:** ములకలపల్లి మండల పరిధిలో ముఖమామిడి గ్రామంలో ఈనెల 16వ తారీఖున ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టీయుసిఐ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రథమ మహా సభను జయప్రదం చెయ్యాలని జిల్లా నాయకులు నూపా భాస్కర్ పిలుపునివ్వడం జరిగింది. ఫిబ్రవరి 16న కొత్తగూడెం ఉర్దూ పక్షన్ హాల్ లో జరిగే సభను విజయవంతం చేయాలని మూకమామిడి గ్రామంలో టియుసిఐ ఆధ్వర్యంలో హమాలి కార్మికులతో కరపత్రాలు కరపత్రాల ప్రచారం చేయడం జరిగింది. ఈసందర్భంగా నూపా భాస్కర్ మాట్లాడుతూ సంఘటిత అసంఘటిత కార్మికవర్గం ఎదుర్కొంటున్న సమస్యల సవాళ్లను టి యు సి ఐ ఎప్పటికప్పుడు అధ్యయనం చేస్తూ ఉద్యమిస్తుందని, అదేవిధంగా జిల్లాలో మున్సిపల్, విద్యుత్, గ్రామపంచాయతీ, హమాలీ, మోటర్, అంగన్వాడి, ఆశ, మిడ్ డై మిల్స్, కె జి బి వి తదితర రంగాల కార్మికులకు సమస్యల కోసం నిరంతరం టియుసిఐ తమ వంతు బాధ్యతగా పోరాడుతుందన్నారు. కేంద్రంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక చట్టాలను సమూలంగా మార్చివేసి, కార్మిక హక్కులపై దాడి చేస్తూ కార్మికులను కట్టు బానిసలుగా చేస్తుందన్నారు. వినోద్ బాబు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.